క్లుప్తంగా

మాస్‌మీడియా అధికారిగా తిరుపతిరెడ్డి



నల్లగొండ టౌన్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్‌మీడియా అధికారిగా రుద్రయ్యగారి తిరుపతిరెడ్డి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పీఓడీటీటీ కార్యాలయంలో పనిచేస్తున్నారు. మాస్‌మీడియా అధికారి పోస్టు పదినెలలుగా ఖాళీగా ఉండడంతో తిరుపతిరెడ్డికి ఫుల్‌అడిషనల్ చార్జ్ ఇస్తూ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

జాతీయవాదాన్ని పెంపొందించుకోవాలి



సెమినార్‌లో మాట్లాడుతున్న మణికంఠ

చిట్యాల: ప్రతి ఒక్కరూ జాతీయవాదాన్ని పెంపొందించుకోవాలని నల్లగొండ విభాగ్ ఏబీవీపీ కన్వీనర్ సుర్వి మణికంఠ కోరారు. చిట్యాలలోని సరస్వతీ జూనియర్ కాలేజీలో సోమవారం ఆ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆ విద్యార్థి సంఘం నాయకులు సూర్య, చరణ్, బన్ని పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సైదులు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చిట్యాల: పట్టణానికి చెందిన లారీ డ్రైవర్ ఉప్పలపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. తెలంగాణ ప్రైవేట్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.25వేల నగదును సోమవారం సైదులు కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు రాధారపు గిరి, ప్రధానకార్యదర్శి బొడ్డు శంకర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు గంటె పాక ముత్యాలు, మేడి యాదగిరి, బోడ స్వామి, పోకల యాకూబు, చింత ఉపేందర్, పాల శివ, పిల్లి నాగేష్, కుక్కల ముత్తయ్య, చిత్రగంటి శ్రీను పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ



నల్లగొండ క్రైం : నల్లగొండ పట్టణ వన్‌టౌన్ సీఐగా ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కనగల్ మండలంలోని ఏమిరెడ్డిగూడేనికి చెందిన ఆయన గతంలో నల్లగొండ రూరల్, పట్టణ టూటౌన్ ఎస్సైగా పనిచేశారు. సీఐగా పదోన్నతి పొందిన తర్వాత ఇంటలిజెన్స్‌లో విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన సత్యనారాయణ సంగారెడ్డికి బదిలీ అయ్యారు.

కాళికామాత అమ్మవారి బోనాల కరపత్రం ఆవిష్కరణ

నకిరేకల్ : నకిరేకల్‌లోని 4వ వార్డు పరిధి సంతోష్ నగర్‌లో 12న జరగబోయే కాళికామాత అమ్మవారి బోనాల ఉత్సవాల కరపత్రాలను సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కోరె శివ

నాంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నాంపల్లికి చెందిన కోరె శివ సోమవారం బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, గాలెంక వినోద్‌కుమార్, కోటేష్ పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి సన్మానం



మాజీ జెడ్పీటీసీని సన్మానిస్తున్న నాయకులు

మర్రిగూడ : పదవీకాలం పూర్తయిన సందర్భంగా మర్రిగూడ మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డిని దామెరబీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, మల్లిగిరెడ్డి కృష్ణారెడ్డి, బంతిలాల్, జిల్లా కృష్ణ, నారెడ్డి సుధాకర్‌రెడ్డి, మునగాల నాగిరెడ్డి, వస్పర్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్.. చిరస్మరణీయుడు



చిట్యాల: గుండ్రాంపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి , ఎంపీ చామల



నల్లగొండ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు



కనగల్ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిప్పర్తి : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజా నాయకుడని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చిట్యాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహానేత సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కూడా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నాయకులు పోకల దేవదాసు, జడల చినమల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేతేపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని సోమవారం కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి, నకిరేకల్ తాజా మాజీ ఎంపీపీలు పెరుమాళ్ల శేఖర్, బచ్చుపల్లి శ్రీదేవి, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు

నల్లగొండ: మాజీ సీఎం వైఎస్సార్ జయంతిని సోమవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డీసీబీసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



మునుగోడు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చండూరు : గట్టుప్పల్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పేదల సంక్షేమానికి చేసిన సేవలు మరువలేమని మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని మునుగోడులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాల్వాయి జూనియర్ గోవర్ధన్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, మాదగోని రాజేష్‌గౌడ్, జక్కలి శ్రీను, మేడి యాదయ్యపాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ పదిలం

కనగల్ : పేదల గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ఎప్పటికీ పదిలంగా ఉంటారని మాజీ జెడ్పీటీసీ మండడి రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు వద్ద వైఎస్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, గోలి నర్సిరెడ్డి, గుండబోయిన రమేష్ యాదవ్, మెరుగు శివయ్య, హఫీజ్ వంప్రేమయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, కోటిరెడ్డి, సింగం పెద్దులు, వరి కొప్పుల రవి పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

నల్లగొండ టూటౌన్ : దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం నల్లగొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు అల్లి సుభాష్‌యాదవ్, పెరిక హరిప్రసాద్, ఆంజనేయులు, తలకొప్పుల గిరి, పాల్గొన్నారు. అదే విధంగా వైఎస్ అభిమానులు చర్లపల్లిలో పలువురికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్వతం వేణు, శ్రీనివాస్, ముశం రవి పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : మాజీ సీఎం వైఎస్సార్ జయంతిని సోమవారం రాత్రి గట్టుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నాయకులు పూల మాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భీమగాని మల్లేశం, నల్ల వెల్లి కృష్ణయ్య, పగిళ్ల చంద్రశేఖర్ ఉన్నారు.

రామగిరి (నల్లగొండ): తిప్పర్తి మండలం సిలార్మియగూడెంలో మాజీ సీఎం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, జూకూరి రమేష్, పాశం నరేష్‌రెడ్డి, పాదూరి శ్రీని వాస్‌రెడ్డి, జగ్జీవన్ పాల్గొన్నారు.



నల్లగొండ : చర్లపల్లిలో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు



నల్లగొండలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలం

చండూరు(గట్టుప్పల్) : ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా భూనిర్వాసితుల రాష్ట్ర కన్వీనర్ భవనం మధుసూదన్ విమర్శించారు. ప్రభుత్వ హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ సోమవారం గట్టుప్పల్ డిప్యూ టీ తహసీల్దార్ మదార్ హుస్సేన్‌కు వినత్రిపత్రం ఇచ్చారు. వానాకాలం సీజన్ మొదలై నెల దాటుతున్న పూర్తి స్థాయిలో విత్తనాలు, ఎరువులు అందించలేదన్నారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య, పార్టీ ఆయా మండలాల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప, కంపె దుర్గయ్య, నాగుల మోని శ్రీనివాస్, జంపాల సుధాకర్ పాల్గొన్నారు.


రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

చిట్యాల: రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం చిట్యాల డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, సామ మహేందర్‌రెడ్డి, మాస శ్రీనివాస్, గుండాల నరేష్‌గౌడ్, అంశాల అనిల్‌కుమార్, బొంతల సుదర్శన్‌రెడ్డి, బొంతల మైసయ్య, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

వీఆర్‌ఓలను తిరిగి రెవెన్యూ శాఖలో నియమించాలని వినతి



నల్లగొండలో మంత్రి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న వీఆర్‌ఓ జేఏసీ నాయకులు



నల్లగొండ మండలం అనంతారం పాఠశాల విద్యార్థినులతో కరచాలనం చేస్తున్న మంత్రి

నల్లగొండ: వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖలో నియమించాలని కోరుతూ వీఆర్‌ఓ జేఏసీ నాయకులు సోమవారం నల్లగొండలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 121 రద్దుచేయాలన్నారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీఆర్వో జేఏసీ జిల్లా అధ్యక్షుడు పగిళ్ల వెంకటయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జిల్లా వెంకటేశం, పగిడిపాటి ప్రసాద్, బుడిగపాక యాదయ్య, ఏర్పుచర్ల వెంకన్న, ఎండి ముబిన్ అహ్మద్, ఎస్.కే జాన్, పల్లె శ్రీనివాస్, యాదయ్య, పి.గోపి, రామస్వామి, నజీర్ ఉన్నారు.

అనంతారం పాఠశాల విద్యార్థులకు రూ.50వేలు అందజేత

నల్లగొండ రూరల్ : బ్యాగులు, బూట్లు సమకూర్చుకునేందుకు నల్లగొండ మండలం అనంతారం పాఠశాల విద్యార్థులకు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.50 వేలు అందజేశారు. విద్యార్థులకు ఇంగ్లిష్, కంప్యూటర్ బోధనకు ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ నుంచి వలంటీర్‌ను నియమిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ పటణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, వజ్జె సత్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రికి వినతి

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొడిగె సైదులుగౌడ్, జిల్లా సత్యం, అంజయ్య, కత్తుల లింగస్వామి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

కనగల్: మండల పరిధిలోని ఏమిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వేమిరెడ్డి రుక్మారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించారు. రుక్మారెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, జగాల్ రెడ్డి, నర్సిరెడ్డి, కోయగుర అంజిరెడ్డి, భారత వెంకటేశం, భూపాల్‌రెడ్డి, కేసాని వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, రాంబాబు, రవీందర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అర్చక నియామక నోటిఫికేషన్ అవాస్తవం

- దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయ ఈఓ జయరామయ్య

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో అర్చకుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల కాలేదని ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య స్పష్టం చేశారు. సోమవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖ ఉద్యోగ నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం దేవస్థానంలో ఏలాంటి పోస్టుల ఖాళీలు లేవని తెలిపారు. ఏ నియామకానికైనా కమిషనర్, ఆపై స్థాయి అధికారుల అనుమతితో నోటిఫికేషన్ వెలువడుతుందని స్పష్టం చేశారు.

ఎంపీకి ఘన స్వాగతం



ఎంపీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నార్కట్‌పల్లి: ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం హైదరాబాద్ నుంచి కేతపల్లికి వెళ్తున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మార్గమధ్యలో నార్కట్‌పల్లి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జేరిపోతుల భరత్, కోమనబోయిన మల్లేషం, బొడిగే స్వామి, ప్రజ్ఞాపురం సత్తి, నరేందర్ రెడ్డి, సమద్, వెంకన్న ఉన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

నాంపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న పలువురు ఉపాధ్యాయులకు సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాలెంక ఇందిర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు దామోదరాచారి, దివంత, సంజీవరావు, వెంకటయ్య పాల్గొన్నారు.

మళ్లీ.. అవే వినతులు

- కలెక్టరేట్‌లో ప్రజావాణికి పోటెత్తిన బాధితులు
- మండల స్థాయితోపాటు ఇక్కడ కూడా దరఖాస్తు ఇస్తున్న ప్రజలు

నల్లగొండ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజల నుంచి కలెక్టర్ నారాయణరెడ్డి వినతులు స్వీకరించారు. ఇటీవల కలెక్టర్ నారాయణరెడ్డి ప్రతి చిన్న సమస్యకు జిల్లా కేంద్రం వరకు ప్రజలు రావాలంటే ఆర్థికంగా భారంతోపాటు సమయం వృథా అవుతుందని భావించి గ్రామ, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రజలు వారి సమస్యలపై గ్రామ, మండల కేంద్రాల్లో దరఖాస్తులు ఇచ్చినప్పటికీ జిల్లా కేంద్రంలో ఇస్తే బాగుంటుందనే ఉద్దేశంతో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి చాలా మంది పాత సమస్యలతోనే హాజరయ్యారు. ఇదే విషయాన్ని కలెక్టర్ కొందరు బాధితులను అడగగా.. కలెక్టర్‌కు ఇస్తే త్వరగా పరిష్కారమవుతుందని భావించి ఇక్కడ కూడా ఇస్తున్నామని తెలపడం విశేషం.

కొడుకు పట్టించుకోవడం లేదని..

నల్లగొండ టౌన్ : అవసాన దశలో కొడుకు పట్టించుకోవడం లేదని తిప్పర్తి మండలం ఇండ్లూరుకు చెందిన ఏవూరి బక్కమ్మ సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా తనను పోషించకుండా ఇబ్బంది పెడుతున్న కొడుకుపై వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరింది.

న్యాయం చేయాలని వినతి

రామగిరి (నల్లగొండ): బత్తాయి తోట సాగు చేసి నష్టపోయిన తమకు న్యాయం చేయాలని రైతులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, సురుగురు శ్రీనివాస్ రెడ్డి గసోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని హార్టికల్చర్ అధికారిని సంగీతలక్ష్మిని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు దేవి రెడ్డి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ ఉపేందర్ రెడ్డి, సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి, జూలకంటి శేఖర్ రెడ్డి, ఎర్ర మాద శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరి రవీందర్‌రెడ్డి, ముదిరెడ్డి రాఘవరెడ్డి ఉన్నారు.

ఆస్పత్రుల్లో సదుపాయాలు కల్పించాలి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఐద్వా ప్రతినిధులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు వినతిపత్రం అందజేశారు. రోగుల డిమాండ్ మేరకు వైద్యులు, నర్సులను నియమించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, పోలబోయిన వరలక్ష్మి, కొండా అనురాధ, జిట్ట సరోజ, భూతం అరుణకుమారి, తుమ్మల పద్మ, సుల్తానా, కునుకుంట్ల ఉమారాణి, జంజిరాల ఉమా పాల్గొన్నారు.

రేషన్‌కార్డు కోసం వచ్చా



మాడ్గులపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కొండేటి ఎర్రయ్యకు రేషన్‌కార్డు లేదు. దీంతో ఆయనకు ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. ఐదేళ్ల నుంచి దరఖాస్తు ఇస్తున్న ఇప్పటి వరకు కార్డు మంజూరు కాలేదు. దీంతో ఆయన రేషన్‌కార్డు కోసం కలెక్టరేట్‌కు వచ్చాడు.

– కొండేటి ఎర్రయ్య

భూ సమస్య పరిష్కరించాలి



భూ సమస్య పరిష్కారం కోసం ఈమె కలెక్టరేట్‌కు వచ్చింది. మండల స్థాయిలో గ్రీవెన్స్‌లో దరఖాస్తులు ఇచ్చారా అని కలెక్టర్ అడగ్గా తాను హైదరాబాద్‌లో ఉంటానని తనకు తెలియదని చెప్పింది.

– భారతి

రేషన్ షాపు ఇప్పించాలి



మిర్యాలగూడ మండలం కొంద్రపోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఫర్శనాయక్ తండాకు చెందిన వెంకన్నకు రెండు కాళ్లు లేవు. తనకు ఖాళీగా ఉన్న రేషన్ షాపును ఇప్పించాలని కలెక్టర్‌కు దరఖాస్తు ఇచ్చాడు.

– ధనావత్ వెంకన్న, కొంద్రపోల్

ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



నల్లగొండలో అర్జీలు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

నల్లగొండ టూటౌన్ : ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. సోమవారం నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పట్టణానికి చెందిన పలువురు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారి సమస్యను పరిష్కచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరిష్కారం కాని అర్జీలకు సంబంధించి ఎందుకు చేయలేకపోయామో అని కూడా ఫిర్యాదుదారునికి వివరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో 5 దరఖాస్తుల స్వీకరణ

కట్టంగూర్ : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీఓ సన్ని అబ్రహం, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జి.చినమునయ్య తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీఓ రవికుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

'డిమాండ్స్ డే' కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న సత్తయ్య తదితరులు

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించే డిమాండ్స్ డే కరపత్రాన్ని సోమవారం స్థానిక హమాలీ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. డిమాండ్స్ డే సందర్భంగా పట్టణ, మండల కేంద్రాల్లో ధర్నాలు నిరసన ర్యాలీలు చేపట్టాలన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, మారయ్య, కాడింగు రవికుమార్, పజ్జూరి యాదగిరి, గాదె యాదయ్య పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని జీపీ కార్మికుల ధర్నా



తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

రామగిరి(నల్లగొండ): గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేతనాలు అందక కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు కంచర్ల జాన య్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, సైదులు, పరశురాములు, వెంకటమ్మ, లాలు, లక్ష్మయ్య, వెంకన్న, పరమేష్, జానమ్మ, మరియమ్మ, నర్సింహ, చంద్రయ్య, శివ, అంజమ్మ, సత్తయ్య, సైదమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నాంపల్లి : పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాంపల్లి చంద్రమౌళి, కామిశేటి శ్రీకాంత్, సైదులు, సంతోష్, వెంకటయ్య ఉన్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నల్లగొండ పట్టణంలోని పెద్దగడియారం సెంటర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండ టౌన్: అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఎస్ఐ మృతికి కారణమైన సీఐ, ఇతర సిబ్బందిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని పెద్దగడియారం చౌరస్తాలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. చట్టాలు అమలు చేయాల్సిన ఎస్ఐకే కుల వివక్షత తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ భార్యకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, అద్దంకి రవీందర్,జనార్దన్‌గౌడ్, కట్టెల శివకుమార్, గాదె నరసింహ, ఇందూరు సాగర్, బొట్టు శివకుమార్, బొల్లు రవీందర్ పాల్గొన్నారు.